

సభా ప్రాంగణంలో డప్పు కళాకారుల నృత్యాలు



సభా ప్రాంగణంలో నినాదాలు చేస్తున్న మహిళలు



సభలో సీఎం ప్రసంగం వింటున్న ప్రజలు

# ఆశీర్వాద సభకు తరలిన జనం

గోదావరిఖని/కోల్‌సిటీ/ఫర్టిలైజర్‌సిటీ/పాలకుర్తి/జ్యోతినగర్/యైటింక్లయిన్‌కాలనీ/ అంతర్గాం, నవంబర్ 24: పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి అధికసంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు గోదావరిఖని సిఎం సభకు అధికసంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని వేంనూర్, కుక్కలగూడూర్, జయ్యారం, గుడిపల్లి, పుట్నూర్, కొత్తపల్లి, రామారావుపల్లి, ఈసాలతక్కళ్లపల్లి, పాలకుర్తి, బసంత్ నగర్ నుంచి బస్సుల్లో , ఆటోల్లో, ద్విచక్రవాహనాల్లో అధికసంఖ్యలో తరలివేళ్లారు. వైస్ ఎంపీపీ ఎర్రంస్వామి, మండలపార్టీ అధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, సర్పంచ్ కోలలత, గొంద్రచందర్, చింతికిందినర్సమ్మసత్యనారాయణ, కొప్పుపుష్పలతరాజేశం, పున్నంశారదసాగర్, షేర్లలక్ష్మిపతి, మల్లేత్తులశ్రీనివాస్, దుర్గంజగన్, కట్టేకోల వేణుగోపాల్‌రావులతోపాటు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, మండలపార్టీ నాయకులు, గ్రామశాఖ కార్యవర్గసభ్యులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

**ఇంటికి తాళం వేసి... కేసీఆర్ సభకు తరలివచ్చి...**

42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు ఊరేగింపుగా సభకు తరలివచ్చారు. ఎల్కలపల్లి గ్రామం నుంచి ప్రత్యేక బస్సులో గులాబీ శ్రేణులు సభకు హాజరయారు. 28వ డివిజన్ నుంచి భారీగా జనం తరలి వచ్చారు. డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేంధ ర్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్, విద్యానగర్, వినోభానగర్, లెనిన్ నగర్ కాలనీల నుంచి ఇంటి కి తాళం వేసి సీఎం కేసీఆర్ సభకు ఉత్సాహంగా తరలివచ్చారు. దీంతో ఆ డివిజన్ మొత్తం ఖాళీ అయింది. ఆ ఒక్క డివిజన్ నుంచే దాదాపు 3వేల మంది ప్రజలు పాదయాత్రగా స్టేడియంకు చేరుకున్నారు. భారీ ర్యాలీగా కార్పొరేటర్ పులేంద ర్ ప్రజలను తీసుకొని రాగా, దారి వెంట మహిళ లు, యువకులు, వృద్ధులు జై కేసీఆర్, జై చంద రన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తన మాట తీయకుండా బీఆర్ఎస్ సభకు తరలివచ్చి విజయవంతం చేసినందుకు డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ పులెందర్ కృతజ్ఞతలు తెలిపారు.

**సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం**

ప్రజా ఆశీర్వాద సభ కోసం రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి హెలీకాప్టర్‌లో వచ్చిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు కమిషనరేట్ లోని హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకున్న సీఎంకు రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్, మేయర్ అనిల్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, గోపు ఐలయ్యయాదవ్, ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేతకాని, రాష్ట్ర గిడ్డంకుల సంస్థ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

**పోలీసుల బందోబస్తు**

ఆశ్వీరాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు రామగుండం కమిషనరేట్ పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. రామగుండం సీపీ రెమో రాజేశ్వరి ఆధ్వర్యంలో 5 ఏసీపీలు, ఇద్ద రు అడిషనల్ ఎస్పీలు, 700మంది పోలీసులతో దారి పొడవున బందోబస్తు నిర్వహించారు. సీఎం సభా స్థలికి ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకు న్నారు.



ప్రత్యేక బస్సులో బయలుదేరుతున్న ఎల్కలపల్లి గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు



కోలాటమాడతున్న మహిళలు



సభా ప్రాంగణంలో సింగరేణి టోపిలతో కార్మికులు



సీఎం మీటింగ్ కోసం బయలు దేరుతున్న బసంత్‌నగర్ బీఆర్ఎస్ శ్రేణులు

## సీఎం సభ హైలైట్స్

- పాలకుర్తి, అంతర్గాం, యైటింక్లయిన్‌కాలనీ వంటి దూరప్రాంతాల నుంచి ఉదయం నుంచే బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో సీఎం సభకోసం గోదావరిఖని సింగరేణి స్టేడియంకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.
- వికలాంగులు, చంటిపిల్లలతో మహిళలు తరలి రావడంతో సింగరేణి స్టేడియం 'జాతర'ను తలపించింది.
- సభా ప్రారంభంలో పడ్డ చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా గొడుగులతో మీటింగ్‌కు హాజరయ్యారు.
- 30వ డివిజన్ హనుమాన్‌నగర్‌కు చెందిన యతిరాజ్ చంద్రశేఖర్ ఒంటిపై గులాబీ రంగు పూసుకొని కేసీఆర్ పేరు రాసుకొని సభలో ఆకట్టుకున్నారు.
- ఒంటిగంట వరకు సింగరేణి స్టేడియం నలు మూలలు జనాలతో నిండిపోయింది.
- సీఎం హెలీకాప్టర్ సభాప్రాంగణం పైనుంచి వెళ్లే సమయంలో ఒక్కసారిగా జై కేసీఆర్ నినాదాలతో మారుమోగింది.
- ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, డప్పు కళాకారులు,తెలంగాణ కళాకారులు పాటలతో హోరెత్తించారు.
- సభకు హాజరైన జనాలతో కుర్చీలు నిండి పోయాయి. సీఎం ప్రసంగం పూర్తిఅయ్యే వరకు నిలబడి విన్నారు.
- 2.35 నిముషాలకు సభవేదికకు సీఎం రావడంతో ప్రజలు జై తెలంగాణ, జై కేసీఆర్, కారుగుర్తుకే మన ఓటు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
- సభకు హాజరైన యువకులు, ప్రజలు ఔర్ ఏక్ దక్కా.. కేసీఆర్ పక్కా అనడంతో సీఎం అటుగా చూశారు.
- సభలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రసంగం ఆటక్టుకుంది.
- పదేళ్లలో రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.
- కోరుకంటిచందర్ ప్రసంగం అనంతరం ప్రజలు జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలతో మారుమోగింది.
- సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 2.46 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించి 3. 08 గంటలకు పూర్తిచేశారు.
- సీఎం తన ప్రసంగంలో గోదావరిఖని ఇట్లనే ఉంటది కదా..అటు ఇటీవల బీఆర్ఎస్ చేరిన కౌశికహరిని పలుకరిస్తూ అనడంతో ప్రజలు పెద్ద ఎత్తున నినదించారు.
- రైతుబంధు, ధరణి, రైతుబీమా, 24గంటల కరెంటు ఉండాలా? తీసివేయాలా? అని సీఎం అన్నప్పుడు ప్రజలు రెండు చేతులెత్తి ఉండాలి, ఉండాలి అంటూ నినదించారు.
- సీఎం ప్రసంగాన్ని ప్రజలు ఆద్యతం శ్రద్ధగా విన్నారు.
- ప్రధానంగా సింగరేణి అభివృద్ధి, కార్మికులకు కల్పించిన హక్కుల గురించి సీఎం ప్రసంగం సాగింది.
- బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని సైతం సింగరేణికి కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం చెప్పడం హైలెట్‌గా నిలిచింది.
- కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించండి అంటూ సీఎం పేర్కొన్నారు.



సీఎం మీటింగ్ కోసం వేంనూర్ నుంచి బస్సుల్లో బయలుదేరుతున్న మహిళలు



ఊరేగింపుగా వస్తున్న 42వ డివిజన్ ప్రజలు



28వ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో కేసీఆర్ సభకు వస్తున్న కార్పొరేటర్, ప్రజలు